
సాక్షి
గుంటూరు
మంగళవారం । 10 । జనవరి । 2023



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 44.2813 టీఎంసీలు. ఎగువ నుంచి 1,580 క్యూసెక్కులు వస్తుండగా, దిగువకు 200 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద సోమవారం 1,016 క్యూసెక్కులు విడుదల చేశారు. కొమ్మ మూరు కాల్వకు 813 క్యూసెక్కులు వదిలారు.

కరోనా



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా సోమవారం కరోనా పాజి టివ్ కేసు ఒక్కటీ నమోదు లేదు. ఎక్కడా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

12న జరిగే జాబ్‌మేళాను ఉపయోగించుకోండి

జేసీ రాజకుమారి



గుంటూరు వెస్ట్: జాబ్‌మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. తెనాలిలో ఈనెల 12న జరగనున్న జాబ్‌మేళా పోస్టర్‌ను జేసీ, అధికారులు సోమవారం కలెక్ట రేట్‌లోని స్పందన కార్యక్రమంలో ఆవిష్కరించారు. జేసీ మాట్లాడుతూ అనుభవం, ఉద్యోగా ర్హతలను బట్టి రూ.12 నుంచి రూ.35 వేల వరకు జీతం ఇస్తారని పేర్కొన్నారు. 18 ప్రముఖ కంపెనీ ప్రతినిధులు సెలక్షన్స్‌లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో డీఆర్వో చంద్రశేఖరరావు, డెప్యూటీ కలెక్టర్ భాస్కర నాయుడు, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఎంప్లాయ్‌మెంట్ అధికారి రఘు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్ పాల్గొన్నారు.

జోరుగా మిర్చి క్రయవిక్రయాలు

కొరిటిపాడు(గుంటూరు): మిర్చి క్రయవిక్ర యాలు జోరుగా సాగాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా సోమవారం రైతులు 67,563 బస్తాలు యార్డుకు తరలించారు. ఈ–నామ్ ద్వారా 58,741 బస్తాల విక్రయాలు జరిగాయి. మిర్చి ధరలు ప్రస్తుతం స్థిరంగా ఉండటంతో రైతులు అమ్మకాలకు ఆసక్తి కనబరుస్తున్నారు. కొత్త సరుకు యార్డుకు ఇప్పుడిప్పుడే వస్తుంది. ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు కర్నూలు, ప్రకాశం తదితర ప్రాంతాల నుంచి వచ్చే మిర్చి అంత నాణ్యంగా ఉండటం లేదు. తాలు ఎక్కువగా వస్తుంది. అందుకే రైతులు నిల్వ పెట్టడం కంటే అమ్ముకునేందుకే మొగ్గు చూపుతున్నారు. మరీ తడిగా ఉన్న మిర్చిని యార్డుకు తీసుకువస్తున్నారని, ఫలితంగా ధర లపై ప్రభావం పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఆరబెట్టి యార్డుకు తీసుకు వస్తే ఆశించిన ధర వచ్చే అవకాశం ఉందని సూచిస్తున్నారు. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.26,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.28,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.10,000 నుంచి రూ.27,000 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.8,800 నుంచి రూ.22,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 23,426 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ హెచ్చరిక

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లాలో ఎవరైనా కోడి పందేలు, పేకాట, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోడి పందేల నిర్వాహకులు, ఆర్గనైజేషన్ సభ్యులను గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. బైండోవర్ చేశాక కూడా వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు జెడ్పీలో విశ్రాంత ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సు

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరులోని జెడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు విశ్రాంత ఉపాధ్యాయ సంఘ ఆధ్వర్యంలో ''విశ్రాంత ఉపాధ్యాయ సంక్షేమం –ప్రభుత్వ బాధ్యతలు'' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీవీఎస్ మణి, బి.కాశీవిశ్వేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సులో ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, టి.కల్పలత, మాజీ ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసుల నాయుడు, ఏఎస్ రామకృష్ణ, ఖజానా శాఖ డైరెక్టర్ ఎన్.మోహనరావు, ఏపీ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి, ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ అధికారులు పాల్గొననున్నారని తెలిపారు. అలాగే గుంటూరు, పల్నాడు జిల్లాల డీటీఓలు, ట్రెజరీ అసోసియేషన్ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. సదస్సు అనంతరం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపారు.



కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా వరప్రసాద్, మిర్చియార్డు చైర్మన్ ఏసురత్నం, డీసీసీబీ చైర్మన్ రాము, డెప్యూటీ మేయర్ సజిల తదితరులు

ప్రజాసంకల్పయాత్ర.. ఓ అద్భుతం

ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్య వరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర ముగిసి నేటికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కార్యాలయంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, నవరత్నాల అమలు ప్రోగ్రామ్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణమూర్తి, డీసీసీ బ్యాంకు చైర్మన్ లాలుపురం రాము, డెప్యూటీ మేయర్ షేక్ సజిలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మున్నెన్నడూ ఎరుగని రీతిలో ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. సుదీర్ఘ పాదయాత్ర రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు పరిచిందని, అదొక అద్భుతమని పేర్కొన్నారు. సచివాలయాల ద్వారా ఇంటి ముంగిటకే ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత ఆయనకే దక్కుతోందన్నారు. నాటి పాదయాత్ర ఫలితంగానే సంక్షేమం సాధ్యమైందన్నారు. ఇది ఓర్వలేక దుష్టశక్తులు దండు కడుతున్నాయని, వారి ఎత్తులను చిత్తు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన సీఎం జగన్

ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపుల పాయలో ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఎండ, వాన, చలి వంటి వాటిని లెక్కచేయకుండా 341 రోజుల పాటు 3,648 కిలోమీటర్లు సుదీర్ఘంగా కొనసాగించారని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను చూసి అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాలను తీసుకువస్తే.. సీఎం జగన్ అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి ఎన్నో పథకాలను తీసుకుని వచ్చారన్నారు. పేదలకు సొంత ఇల్లు ఉండేలా 31 లక్షల మందికి స్థల పట్టాలు ఇచ్చి గృహనిర్మాణం చేపట్టారన్నారు. మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోకు పాదయాత్ర సమయంలోనే రూపకల్పన జరిగిందన్నారు. అన్నింటికీ ప్రాధాన్యం కల్పించిన ఆ మేనిఫెస్టోలో పేర్కొన్న వాటిని ఎన్ని కష్టనష్టాలకు ఓర్చైనా సీఎం జగన్ నెరవేర్చారన్నారు.

ఇంటింటికీ నవరత్నాలు

నవరత్నాల అమలు ప్రోగ్రామ్ కమిటీ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ 2017 నవంబర్ 6న ఇడుపులపాయలో ప్రారంభమైన పాదయాత్ర 2019 జనవరి 9న ముగిసిందని పేర్కొన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో తాను చూసిన, తెలుసుకున్న ప్రజల కష్టాలను పరిష్కరించేందుకే అధికారంలోకి వచ్చాక సీఎం నవరత్నాల అమలు ద్వారా సంక్షేమ ఫలాలను ఇంటింటికీ తీసుకువెళ్లారన్నారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) మాట్లాడుతూ ప్రజల్లో నుంచి పుట్టిన నాయకుడు ఎలా ఉంటాడో.. సీఎం వైఎస్ జగన్‌ను చూసి భవిష్యత్తుతరాలు నేర్చుకుంటాయని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, పార్టీ నేతలు అంగడి శ్రీనివాసరావు, అత్తోట జోసఫ్, గులాం రసూల్, గనిక ఝాన్సీ, కాకి శ్రీను, మద్దుల రాజాయాదవ్, అరవ తిమ్మరాజు, పానుగంటి చైతన్య, సోమి కమల్, పలువురు కార్పొరేటర్లు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, వక్ఫ్ బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టాభిపురంలో..

ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా పట్టాభిపురంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్ర ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలకు నాంది అయిందని చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర చరిత్ర సృష్టించిందన్నారు. పేదల కన్నీళ్ళు తుడిచి.. రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిందన్నారు. రాక్షస పాలనకు చమర గీతం పాడి.. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ, డెప్యూటీ మేయర్ సజిల, మార్కెట్ యార్డు చైర్మన్ ఏసురత్నం, వైఎస్సార్ సీపీ నేతలు టీఎల్‌వీ ఆంజనేయులు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిభాశీలుర ప్రోత్సాహానికే
ఉపకార వేతనాలు



ఉపకారవేతనాలు అందుకున్న విద్యార్థులతో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, కౌండిన్య ట్రస్టు చైర్మన్ నారాయణ, గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా తదితరులు

- కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో గవర్నర్ చేతుల మీదుగా పంపిణీ
- 450 మంది విద్యార్థులకు రూ.18 లక్షల విలువైన చెక్కులు
- ఐఏఎస్ అకాడమీ భవనం ప్రారంభోత్సవం

పెదకాకాని: ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్నట్టు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ అన్నారు. పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 450 మంది విద్యార్థులకు 18 లక్షల రూపాయల నగదు స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేశారు. కౌండిన్య ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 17వ స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఈవీ నారాయణ మాట్లాడుతూ చదువులో రాణిస్తున్న విద్యార్థులను మరింత పోత్సహిస్తూ గత 17 ఏళ్లగా స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ట్రస్టు నిర్వహణకు రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు ప్రకటించడం శుభసూచికమన్నారు. అలాగే క్లర్క్ నుంచి సివిల్స్ ఉద్యోగాల వరకూ పోటీ పరీక్షలు రాసే విద్యార్థులను తీర్చిదిద్దేందుకు నిర్మించిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనాన్ని గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. చదువుకున్న విద్యార్థులను ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ అకాడమీ కృషి చేస్తుందన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమికీ మూల స్తంభాలుగా నిలిచిన దాతలను కొనియాడారు. ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను పలువురు ప్రముఖులు కొనియాడారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీని ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా విద్యార్థులు తరలి వచ్చి ప్రతిభా స్కాలర్‌షిప్‌లు అందుకున్నారు. కార్యక్రమంలో గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పీ సిసోడియా, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ తాతా కాంతిరాణా, గుంటూరు ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్, విశ్రాంత కమర్షియల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ వై.సత్యనారాయణ, ట్రస్టు ప్రతినిధులు వాకా రాంగోపాల్‌గౌడ్, జల్లెడ శ్రీనివాసరావు, వడ్డెంగుంట సుబ్బారావు, పాండి శివన్నారాయణ, బెల్లంకొండ సదాశివరావు, పీతా సుబ్బరామయ్య, పామర్తి సాంబశివరావు, ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, తహసీల్దార్ పి.రత్నం, ఎంపీడీఓ బి.వి.మల్లేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పెదకాకాని సీఐ బండారు సురేష్‌బాబు పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధూళిపాళ్లను నిలదీసిన మహిళ

- స్పందన వద్ద మాజీ ఎమ్మెల్యేకు షాక్
- టీడీపీ నేతలు వేధిస్తున్నారంటూ ఫిర్యాదు
- చూసీచూడనట్టు వదిలేయడం సరికాదని ఆవేదన

గుంటూరు వెస్ట్: స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసేందుకు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను ఓ మహిళ నిలదీసింది. టీడీపీ స్థానిక నాయకులు తనను వేధిస్తున్నారని, మీరు చూసీ చూడనట్లు వదిలేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలి కథనం ప్రకారం పెదకాకాని మండలం నంబూరుకు చెందిన దళిత మహిళ వి.విజయలక్ష్మికి 2000 సంవత్సరంలో 3 సెంట్ల స్థలం కేటాయిస్తూ అప్పటి తహసీల్దార్ డీకే పట్టా జారీ చేశారు. ఆమె 6 నెలల క్రితం ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు రూ.లక్షలు వెచ్చించి పునాదులు తీయించడంతోపాటు భవన నిర్మాణ సామగ్రి తెచ్చుకున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సాల్మన్, కిషోర్ ఇంటి నిర్మాణ పనులు ఆపించారు. స్థానిక అధికారులకు విజయలక్ష్మి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఫలితం లేకపోయింది. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన నరేంద్రను చూసి తన ఆవేదనను వివరించింది. ధూళిపాళ్ల అనుచరులు టైమ్ అవుతుంది వెళ్లాలి అన్నా.. తన బాధ కూడా వినాలని సుమారు 15 నిమిషాలు ఆపి తాను వెంట తెచ్చుకున్న అర్జీలను ఇచ్చింది. చేసేది లేక తాను విచారిస్తానని చెప్పి నరేంద్ర వెళ్లి పోయారు.



మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను ఆపి మాట్లాడుతున్న విజయలక్ష్మి

టీడీపీ నేతల వల్లే అన్యాయం

బాధిత మహిళ విజయలక్ష్మి మాట్లాడుతూ తనకు గ్రామంలోని టీడీపీ నాయకుల వల్లే అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్పందనలో ఫిర్యాదు చేసేందుకు వచ్చానని చెప్పారు. ధూళిపాళ్ల నరేంద్ర గతంలో తమ గ్రామానికి వచ్చినప్పుడు సమస్య వివరించానని, అయినా స్పందన లేదని కన్నీళ్లు పెట్టుకున్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారికి ఫిర్యాదు చేశారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ఎడ్ల పందేలు ప్రతీక

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

తెనాలి: సంస్కృతి, సంప్రదాయాలకు ఎడ్ల పందేలు ప్రతీకని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు చెప్పారు. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర-తూములూరు గ్రామాల మధ్య ప్రత్యేక ప్రాంగణంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, అన్నాబత్తుని సత్యనారాయణ, గుదిబండి వెంకటరెడ్డి మెమోరియల్ ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బలప్రదర్శన పోటీలు చివరిరోజైన సోమవారం ఉత్సాహంగా సాగాయి. సీనియర్స్ కేటగిరీలో పోటీలను మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే శివకుమార్ తిలకించారు. ముందురోజు రాత్రి పొద్దుపోయేవరకు జరిగిన జూనియర్స్ కేటగిరీ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను మోపిదేవి బహూకరించారు. అనంతరం మాట్లాడుతూ, రైతువారీ వ్యవస్థకు అనుసంధానమైన ఎడ్ల పందేలు కొనసాగించాల్సిన బాధ్యత నేటితరంపై ఉందన్నారు. ఎమ్మెల్యే శివకుమార్ వీటి నిర్వహణ బాధ్యతను భుజాలపై వేసుకుని నిర్వహించటం ముదావహమన్నారు. జూనియర్స్ కేటగిరీలో బాపట్ల జిల్లా చుండూరు మండల గ్రామం వేటపాలెంకు చెందిన అత్తోట శిరీష చౌదరి-శివకృష్ణ చౌదరిల ఎడ్ల జత అత్యధిక దూరం బండలాగి విజేతగా నిలిచింది. ప్రథమ బహుమతిగా రూ.80 వేల పారితోషికాన్ని యజమానులు అందుకున్నారు. అత్తోట శిరీష చౌదరి–శివకృష్ణచౌదరి, బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన పోపూరి శ్రీనివాసరావుల ఎడ్ల జతలు ద్వితీయ బహుమతిని గెలిచాయి. రూ.70 వేల నగదు బహుమతిని యజమానులు అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన డి.రోహన్‌బాబు ఎడ్ల జత తృతీయ బహుమతిని గెలిచింది. రూ.60 వేల నగదును యజమానులు అందుకున్నారు. ఈ విభాగంలో మొత్తం 10 ఎడ్ల జతలకు వరుసగా నగదు బహుమతులను అందజేశారు. అంతకుముందు సీనియర్స్ విభాగంలో పోటీలను కొల్లిపర పాల సొసైటీ అధ్యక్షుడు నెర్ల కుటుంబరెడ్డి, ఈమని హరికోటిరెడ్డి ప్రారంభించారు. 13 ఎడ్ల జతలు పోటీలకు వచ్చాయి. రాత్రి పొద్దుపోయే వరకు పోటీలు కొనసాగాయి. అల్లం బాపిరెడ్డి, అవుతు హర్షవర్ధన రెడ్డి, చెంచల రామిరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, ఈదా హర్షవర్ధన్‌రెడ్డి పోటీలను పర్యవేక్షించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆరిగ చంద్రారెడ్డి, కొల్లిపర సర్పంచ్ పిల్లి రాధిక తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే శివకుమార్

సీనియర్స్ విభాగంలో విజేతలు

సీనియర్స్ విభాగంలో కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరుకు చెందిన దేవభక్తుని సుబ్బారావు ఎడ్ల జత 2407.9 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సుబ్బారావుకే చెందిన మరో ఎడ్ల జత 2,400 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతిని సాధించింది. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌కు చెందిన యేల్చుల ప్రసాదరెడ్డి, గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం లంకిరెడ్డి నిక్షిత్‌రెడ్డికి చెందిన ఎడ్ల జత 2148.5 అడుగుల దూరం లాగి తృతీయ బహుమతిని గెలుచుకుంది.

స్పందనకు పూర్తి సమాచారంతో రావాలి

అధికారులకు జేసీ రాజకుమారి ఆదేశం

గుంటూరు వెస్ట్: జిల్లా వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్పందనకు వస్తారని, అధికారులూ పూర్తి సమాచారంతో రావాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అడిగిన సమాచారం ఇచ్చేందుకు కొందరు అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. గత ఏడాదిలో ఉన్న పెండింగ్ అర్జీలన్నీ క్లియర్ చేయాలని చెప్పారు. అనంతరం వచ్చిన 149 అర్జీలను జేసీతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ, డెప్యూటీ కలెక్టర్ భాస్కర నాయుడు, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఎంప్లాయ్‌మెంట్ అధికారి రఘు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్, డీఎస్ఓ పద్మశ్రీ పరిశీలించారు.



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జేసీ రాజకుమారి

పక్షవాతంతో బాధపడుతున్నా



నాకు ముగ్గురు కుమార్తెలు. ఇద్దరికి పెళ్లయింది. రెండేళ్ళ క్రితం పక్షవాతం వచ్చింది. భార్య కూడా చనిపోయింది. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాను. నాకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోండి. కనీసం మందులు కొనుక్కునేందుకు ఉపయోగపడతాయి.

– బి.శ్రీనివాసరావు, తాడికొండ

పింఛన్ పునరుద్ధరించండి



మా అబ్బాయికి పెళ్లై బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. ఇక్కడ నేను నా భార్య ఉంటున్నాం. మా అబ్బాయి ట్యాక్స్ కడుతున్నాడని నాకు వస్తున్న వికలాంగుల పింఛన్ ఆపేశారు. ఎవరి జీవితాలు వారివి. అతని ట్యాక్స్‌కు నాకు సంబంధం లేదు. నేను, నా భార్య ఇద్దరం హృద్రోగులమే. పింఛన్ డబ్బులతో నెలవారీ మందులు కొంటున్నాం. ఇది ఆపేశారు. చాలా ఇబ్బందిగా ఉంది. న్యాయం చేయండి.

– ఏసోబు, గుంటూరు

బాధితుల పక్షాన పోలీసులు

'స్పందన'కు వెల్లువెత్తిన ఫిర్యాదులు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని స్పందన హాల్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక–స్పందన (గ్రీవెన్స్) జరిగింది. ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు ఏఎస్పీ ఎ.శ్రీనివాసరావు (క్రైం), డీఎస్పీ శ్రీనివాసరావు (డీసీఆర్‌బీ) బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. బాధితుల గాధలను ఆలకించారు. స్పందనలో ఫిర్యాదు చేసే బాధితుల పక్షాన పోలీసులు నిలబడాలని, చట్ట పరిధిలో న్యాయం చేయాలని ఏఎస్పీ పోలీస్ అధికారులను జూమ్ ద్వారా ఆదేశించారు.



బాధితుల సమస్య ఆలకిస్తున్న ఏఎస్పీ శ్రీనివాసరావు

వ్యభిచారం చేయాలని ఒత్తిడి చేస్తున్నారు

నాకు గతేడాది ఒకరితో పెళ్లయింది. ఆ పెళ్లి ఇష్టం లేక గుంటూరు నగరానికి వచ్చేశాను. ఓ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నాను. నా తల్లి ప్రవర్తన సరిగా ఉండకపోవడంతో తండ్రి దూరంగా ఉంటున్నారు. ఆమె విటులతో సఖ్యతగా ఉండేది. ఈ క్రమంలోనే ఓ వ్యక్తితో నాకు పెళ్లి చేసింది. తల్లి, భర్త కలిసి నన్ను వ్యభిచారం చేయాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. లేకుంటే గతంలో నేను భర్తతో సన్నిహితంగా మెలిగిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరిస్తున్నారు. దీనిపై గుంటూరు నగరంలోని ఓ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్పందన లేదు. నాకు న్యాయం చేయండి.

– ఓ యువతి వేదన

బార్ అండ్ రెస్టారెంట్ అనుమతి రద్దుచేయాలి

ఆనందపేట పదో వీధిలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి. దీని అనుమతులు రద్దు చేయండి. ఇటీవల కలెక్టరేట్ స్పందనలో దీనిపై ఫిర్యాదు చేశాం. పరిసర ప్రాంతాల్లో బ్యాంక్‌లు, ఆస్పత్రులు, మందిరాలు ఉన్నాయి. విద్యార్థుల రాకపోకలూ ఈ వీధిలో ఎక్కువ. బార్ అనుమతిని రద్దు చేయాలి.

– బార్ అండ్ రెస్టారెంట్ వ్యతిరేక పోరాట కమిటీ నేతలు

యువజన సంఘ నేతపై చర్యలు తీసుకోండి

నాకు ఇద్దరు కుమార్తెలు. చిన్నకుమార్తె గతంలో ఓ వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. వారిద్దరి మధ్య విభేదాలు తలెత్తడంతో గుంటూరు కోబల్ట్ పేటకు చెందిన ఓ యువజన సంఘ నేత వద్దకు వెళ్లాం. అతను నా అల్లుడిని బెదిరించి పంపేశాడు. ఆ తర్వాత యువజన సంఘ నేత నా కుమార్తెకు దగ్గరయ్యాడు. నా కుమార్తె గర్భిణి కావడంతో 2021లో పెళ్లి చేసుకున్నాడు. అతడికి గతంలో ఓ పెళ్లయింది. మొదటి భార్యకు క్యాన్సర్ అని చెప్పాడు. నా కుమార్తెను బాగా చూసుకుంటానని నమ్మబలికాడు. వారికి ఓ బాబు ఉన్నాడు. కొద్దినెలలు కాపురం బాగానే జరిగింది. ఆ తర్వాత అతడు నా కుమార్తెను వేధించడం ప్రారంభించాడు. ఇటీవల నా కుమార్తె అతని ఫోన్, చాటింగ్ పరిశీలించగా, అతడి లీలలు బయటపడ్డాయి. నా కుమార్తె ప్రశ్నించగా, నన్ను, నా పెద్ద కుమార్తెను చంపేస్తానని ఆమెను బెదిరించాడు. బాబును 3వ అంతస్తు నుంచి కిందకేస్తానని భయపెట్టాడు. దీంతో తన భర్త నుంచి రక్షించాలని నా కుమార్తె ఇటీవల నాకు ఫోన్ చేసి వేడుకుంది. గతంలో అతనికి మూడు వివాహాలైనట్లు తెలిసి అతన్ని నిలదీయగా, ఎన్నైనా చేసుకుంటానని బెదిరించాడు. ఎమ్మెల్యే, మంత్రులు, పోలీసులు తెలుసునని భయపెట్టాడు. చంపేస్తానని హెచ్చరించాడు. పది రోజుల క్రితం ఓ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. మాకు న్యాయం చేయండి.

– ఓ మహిళ వేదన

ప్రాంగణ ఎంపికల్లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ



గుంటూరు రూరల్: వట్టిచెరుకూరు మండలం వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన హెచ్‌సీఎల్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఇందులో కళాశాలకు చెందిన 40 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఏడాదికి రూ. 4.25 లక్షల వేతనంతో సంస్థ ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఉద్యోగాల్ని పొందిన విద్యార్థుల్ని కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ పి.బాబు, డైరెక్టర్ హరిబాబు, ఉపాధి కల్పనాధికారి సీహెచ్ చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దామర్ల

మంగళగిరి: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, జిల్లా ఇన్‌చార్జిగా నగరానికి చెందిన దామర్ల కుబేరస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య సోమవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో నియమాక పత్రాలను అందజేశారు. కుబేరస్వామి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా బీసీల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా అధ్యక్షురాలిగా గాయత్రి..

ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నగరానికి చెందిన కె.గాయత్రి నియమితులయ్యారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వేముల బేబీ రాణి చేతుల మీదుగా గాయత్రి నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.



కుబేరస్వామికి నియామకపు పత్రాలను అందజేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్ కమ్యూటర్స్ ఎమినిటీ సెంటర్ పైన, కోఠి, హైదరాబాద్ - 500095
ల్యాండ్‌లైన్ నం. (ఆఫీస్): 040-24651352/1325, ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

చరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన. ... మెసర్స్ వాసుదేవ మిల్క్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు డైరెక్టర్లు శ్రీ కె. సతీష్ మరియు శ్రీమతి కె. శ్రావణి, నమోదిత చిరునామా: డి.నం.54-11-1/1, ప్లాట్ నం.79, 3వ ఫేజ్, జవహర్ ఆటోనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా - 520007, మరియు డి.నం.677/1ఎ, 677/1బి, 677/3, దాచేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521260 మరియు డి.నం.59-13-34/24, గ్రాండ్‌ట్రోక్, గాయత్రినగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. మరియు గ్యారంటార్లు: 1) శ్రీ కొమ్మరాజు సతీష్ తండ్రి కృష్ణారావు, 2) శ్రీమతి కొమ్మరాజు శ్రావణి భర్త శ్రీ కొమ్మరాజు సతీష్, ఇరువురి నివాసం: డి.నం.5-117, మజేరొంద గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521260 ... 09.01.2023 నాటికి మొత్తం రూ.9,30,71,201/- ... DRT, హైదరాబాద్ వారి OA NO.747/2019, ఉత్తర్వు తేది 17/02/2020లో ... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 24/02/2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు/ గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
రిజర్వు ధర రూ.1,05,00,000/- మరియు బయానా డిపాజిట్ రూ.10,50,000/-గా ఉంటాయి.

చరాస్తుల సంక్షిప్త వివరణ, ఏవేని తెలిసిన బాకీల్లు రుణభారాలతో

ప్లాంట్ మరియు మెషినరీ: 1) మిల్క్ రిసీవింగ్ యూనిట్ (పరిమాణం-10), 2) మిల్క్ స్టోరేజ్ యూనిట్ (పరిమాణం-5), 3) ప్రాసెసింగ్ యూనిట్ (పరిమాణం-7), 4) ఘీ ప్లాంట్ మరియు డ్రై ఫ్రూట్స్ యూనిట్ (పరిమాణం-9), 5) మిల్క్ ప్యాకింగ్ యూనిట్ (పరిమాణం-5), 6) స్టీమ్ సప్లయి ప్లాంట్ (పరిమాణం-1), 7) రిఫ్రిజరేషన్ మరియు కోల్డ్‌రూమ్ సెక్షన్ (పరిమాణం-16) మరియు 8) ఇతర ఆస్తులు - ...

రిజర్వు ధర: రూ.1,05,00,000/-; బయానా: రూ.10,50,000/-; బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ.50,000/-
వేలం తేది: 24.02.2023; వేలం సమయం: ఉ.11:00 గం. నుండి మ.1:00 గం.
బయానా దాఖలుకు చివరి తేది: 23/02/2023న లేదా అలోగా సా.5:00 గం.లోగా
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన బాకీల్లు రుణభారాలు: లేవు / ప్రాపర్టీ ఐడి: SBIN4000400020963999

కాబోయే బిడ్డర్లందరికి అభ్యర్థన: (ఎ) పైన తెలిపిన ఆస్తి యొక్క ఇ-వేలంలో పాల్గొనుటకు వేలం తేదికి తగినంత ముందుగా https://ibapi.in-> Bidders Registrationలో లేదా URL: https://www.mstcecommerce.com/auction-home/ibapi/index.jsp ద్వారా ... "Buyer Guide for Login & Registration" ... https://ibapi.in-> ... SBI Bank గా బ్యాంకును సెలెక్ట్ చేయండి. ...
తదుపరి వివరాల కోసం ముందస్తు అపాయింట్‌మెంట్‌తో దిగువ తెలిపిన అధికారులను ఏదేని పనిరోజున 23/02/2023 సా.5:00 గం.లోగా సంప్రదించగలరు: 1) శ్రీ టి. శంకర్, అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్: మొబైల్ నం.7680000908 2) శ్రీ గంజ ప్రసాద్, మేనేజర్: మొబైల్ నం.9866986725

తేది: 09/01/2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, SBI, SARB, కోఠి, హైదరాబాద్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్ కమ్యూటర్స్ ఎమినిటీ సెంటర్ పైన, కోఠి, హైదరాబాద్ - 500095
ల్యాండ్‌లైన్ నం. (ఆఫీస్): 040-24651352/1325, ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన. ... మెసర్స్ వాసుదేవ మిల్క్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు డైరెక్టర్లు శ్రీ కె. సతీష్ మరియు శ్రీమతి కె. శ్రావణి, నమోదిత చిరునామా: డి.నం.54-11-1/1, ప్లాట్ నం.79, 3వ ఫేజ్, జవహర్ ఆటోనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా - 520007, మరియు డి.నం.677/1ఎ, 677/1బి, 677/3, దాచేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521260 మరియు డి.నం.59-13-34/24, గ్రాండ్‌ట్రోక్, గాయత్రినగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. మరియు గ్యారంటార్లు: 1) శ్రీ కొమ్మరాజు సతీష్ తండ్రి కృష్ణారావు, 2) శ్రీమతి కొమ్మరాజు శ్రావణి భర్త శ్రీ కొమ్మరాజు సతీష్, ఇరువురి నివాసం: డి.నం.5-117, మజేరొంద గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521260 ... 09.01.2023 నాటికి మొత్తం రూ.9,30,71,201/- ... DRT, హైదరాబాద్ వారి OA NO.747/2019, ఉత్తర్వు తేది 17/02/2020లో ... 24/02/2023న విక్రయించబడునని ... నోటీసు ఇవ్వడమైనది.
రిజర్వు ధర రూ.1,53,00,000/- మరియు బయానా డిపాజిట్ రూ.15,30,000/-గా ఉంటాయి.

స్థిరాస్తుల సంక్షిప్త వివరణ, ఏవేని తెలిసిన బాకీల్లు రుణభారాలతో

SRO గురజాల వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం.5040/2017 తేది 22/09/2017 ప్రకారం మెసర్స్ వాసుదేవ మిల్క్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ... దాచేపల్లి, సర్వే నం./డి.నం.677/3 భాగంలోని ఎకరాలు 2.44 సెంట్లు లేదా 11809.60 చదరపు గజాలు లేదా 9874.36 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ... ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: దాచేపల్లి నుండి ... రోడ్డు, దక్షిణం: ... పశ్చిమం: ...

రిజర్వు ధర: రూ.1,53,00,000/-; బయానా: రూ.15,30,000/-; బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ.50,000/-
వేలం తేది: 24.02.2023; వేలం సమయం: మ.2:00 గం. నుండి సా.4:00 గం.
బయానా దాఖలుకు చివరి తేది: 23/02/2023న లేదా అలోగా సా.5:00 గం.లోగా
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన బాకీల్లు రుణభారాలు: లేవు / ప్రాపర్టీ ఐడి: SBIN4000400018719195

కాబోయే బిడ్డర్లందరికి అభ్యర్థన: (ఎ) పైన తెలిపిన ఆస్తి యొక్క ఇ-వేలంలో పాల్గొనుటకు వేలం తేదికి తగినంత ముందుగా https://ibapi.in-> Bidders Registrationలో లేదా URL: https://www.mstcecommerce.com/auction-home/ibapi/index.jsp ... "Buyer Guide for Login & Registration" ... https://ibapi.in-> ... SBI Bank గా బ్యాంకును సెలెక్ట్ చేయండి. ...
తదుపరి వివరాల కోసం ముందస్తు అపాయింట్‌మెంట్‌తో దిగువ తెలిపిన అధికారులను ఏదేని పనిరోజున 23/02/2023 సా.5:00 గం.లోగా సంప్రదించగలరు: 1) శ్రీ టి. శంకర్, అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్: మొబైల్ నం.7680000908 2) శ్రీ గంజ ప్రసాద్, మేనేజర్: మొబైల్ నం.9866986725

తేది: 09/01/2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, SBI, SARB, కోఠి, హైదరాబాద్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్: team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి: శ్రీ సి. రవిశంకర్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 8008222340

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

పేరు: (1) మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), I) సస్పెండ్ చేయబడిన డైరెక్టర్ శ్రీ పొలేటి నాగేశ్వరరావు, డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మీ నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. II) శ్రీ బి. నాగభూషణ్ రావు (రిజొల్యూషన్ ప్రొఫెషనల్), డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మీ నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. (2) శ్రీ పొలేటి నాగేశ్వర రావు, తండ్రి శ్రీ పి. కృష్ణ మూర్తి, (3) శ్రీ పొలేటి కృష్ణ మూర్తి చౌదరి, తండ్రి శ్రీ పి.నాగేశ్వర రావు, (4) శ్రీమతి పొలేటి పద్మజ, భర్త శ్రీ పొలేటి నాగేశ్వర రావు, (5) శ్రీ పొలేటి కృష్ణ సింధూర, తండ్రి పి.నాగేశ్వర రావు, (క్ర.సం. 2 నుండి 5 వరకు చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి) R/o. ఫ్లాట్ నం. 504, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500082, (6) శ్రీ చుక్కపల్లి శివ రామ పుల్లయ్య, తండ్రి శ్రీ సిహెచ్.రాఘవయ్య, (7) శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్.శివ రామ పుల్లయ్య (క్ర.సం. 6 మరియు 7 చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి), R/o. డోర్ నం. 7-5-27, చినరావూరు, కృష్ణయ్య స్ట్రీట్, గంగానమ్మ స్ట్రీట్ దగ్గర, తెనాలి, గుంటూరు జిల్లా-522201 (ఆం.ప్ర.), (8) శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు, (9) శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు (క్ర.సం. 8 మరియు 9 చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి), R/o. ఫ్లాట్ నం. 410, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్-500082.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి ఎల్‌హెచ్‌ఓ ఎదురుగా, చాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500 001, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని ... 31.01.2023న "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే స్థితిలో" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీ, రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల యొక్క సమాన చార్జ్ ఉన్నది. విడివిడిగా మరియు ఇండిపెండెంట్ చార్జ్ క్రింద తనఖాపెట్టిన సెక్యూరిటీలపైన బయటబాకీలు/ బకాయి మొత్తాలు తెలియజేసే పట్టిక:

క్ర. సం.	బ్యాంక్ పేరు	15.06.2022 నాటికి బకాయి మొత్తం	15.06.2022 వరకు జమ అయిన వడ్డీ	పూర్తి బకాయి మొత్తం
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	27,37,78,611.88	14,41,21,594.12	41,79,00,206.00
2	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	19,73,74,943.00	7,40,46,206.00	27,14,21,149.00
3	ఇండియన్ బ్యాంక్	14,88,98,381.76	8,12,32,322.92	23,01,30,704.68
			పూర్తి మొత్తం	91,94,52,059.68

రుణగ్రహీత మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పొలేటి నాగేశ్వరరావు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 15.06.2022 నాటికి రూ. 91,94,52,059.68 (తొంభై ఒక్క కోట్ల తొంభై నాలుగు లక్షల యాభై రెండు వేల యాభై తొమ్మిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + 16.06.2022 నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు ప్రకారం దానిపై వడ్డీ మరియు ఖర్చులతో కలిపి 3 కన్సార్షియం బ్యాంకుల మొత్తం బకాయిలు కలిపి తెలియజేయబడినవి. రిజర్వు ధర, ఆస్తి వేలం తేది మరియు సమయం దిగువ తెలియజేయబడినవి:

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరణ

ఆస్తి నం.1 (ఎ): నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్‌బాబు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల RS No. 752/1 లో 304 చ.గజాలు లేదా 254 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: డాక్యుమెంట్ నం. 13253/2006 తేది 06.10.2006 ప్రకారం: తూర్పు: శ్రీమతి కె.లోహిత కృష్ణా ఆస్తి (30'-7"), పశ్చిమం: విజయవాడ నుండి నూజివీడు రోడ్డు (38'-0"), దక్షిణం: శ్రీ ధన్నవనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (96'-4"), ఉత్తరం: శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (79'-6")

ఆస్తి నం.1 (బి): నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల RS No. 752/1 లో 302 చ.గజాలు లేదా 252.5 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: డాక్యుమెంట్ నం. 13254/2006 తేది 06.10.2006 ప్రకారం: తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: శ్రీమతి కన్నెధార భారతి సుధ ఆస్తి (30'-7"), దక్షిణం: శ్రీ ధన్నవనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (89'-6"), ఉత్తరం: శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (89'-8") (ఆస్తి 1(ఎ) మరియు 1(బి) - ఉమ్మడి అమ్మకం).

రిజర్వు ధర: రూ. 98,00,000/-, బయానా: రూ. 9,80,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్: రూ. 1,00,000/-

ఆస్తి నం. 2: విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్.శివ రామ పుల్లయ్య, SRO పటమట, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ టౌన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ సమీపాన పటమట వద్ద గల డోర్ నం. 59/A-21/4/5/2A2 కలిగిన "శ్రీ వరుణ్ సాయి ఎన్‌క్లేవ్"గా పిలువబడే, 547.55 చ.గజాలలో 54 చ.గజాల అవిభాజ్య, విస్తృత వాటాతోపాటు 1656 చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణం + 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 100 చ.అ.ల కామన్ ఏరియా కలిగి ఉన్న నివాస ఫ్లాట్ నం. 101, 102 (3BHK) యావత్తు. డాక్యుమెంట్ నం. 8341/2012 తేది 30.11.2012 ప్రకారం: అపార్ట్‌మెంట్ భూమి సరిహద్దులు: తూర్పు: శ్రీ చనుమోలు కృష్ణమూర్తి మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: శ్రీమతి కంచర్ల విజయలక్ష్మి మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: శ్రీ కొమ్మినేని రాజేశ్వరి మరియు ఇతరుల ఆస్తి. ఫ్లాట్ నం. 101, 102 (3BHK) కు సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ.

రిజర్వు ధర: రూ. 56,00,000/-, బయానా: రూ. 5,60,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్: రూ. 50,000/-

ఆస్తి నం. 3: "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని: శ్రీ చుక్కపల్లి శివరామ పుల్లయ్య తండ్రి రాఘవయ్య. గుంటూరు జిల్లా, సబ్ రిజిస్ట్రార్, తెనాలి వద్ద నమోదు చేయబడింది. గుంటూరు జిల్లా, తెనాలి, గంగానమ్మ పేట, ఆంజనేయ నగర్, 9వ వార్డు, 1వ బ్లాక్, టౌన్ సర్వే నం. 23-1 క్రింద ఉన్న ఆస్తి సంబంధిత అనుభోగ హక్కులతో పూరి గుడిసె మరియు "పశ్చిమ వైపు రోడ్డు"తో పాటు డోర్ నం. 7-5-1 (పాత), 7-5-26 మరియు 7-5-27 (కొత్తది) 1264.60 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన భవనం మరియు 0.31 సెంట్లు లేదా 1500 చ.గ.ల విస్తీర్ణం గల భూమి యావత్తు. సరిహద్దులు: డాక్యుమెంట్ నం. 1911/1975 తేది: 11.07.1975 ప్రకారం: తూర్పు: శ్రీ జాస్తి తాతయ్యకు చెందిన ఇంటి స్థలం (88'.0"), పశ్చిమం: మున్సిపల్ రోడ్డు (88'.0"), ఉత్తరం: శ్రీ రంగినేని కామేశ్వరమ్మకు చెందిన స్థలం (137'.0"), దక్షిణం: శ్రీ జెట్టి సీతారామయ్యకు చెందిన స్థలం (136'.0"). (గమనికను చూడండి).

రిజర్వు ధర: రూ. 6,32,00,000/-, బయానా: రూ. 63,20,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్: రూ. 1,00,000/-

ఆస్తి నం. 4: "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని: శ్రీ పొలేటి కృష్ణమూర్తి చౌదరి తండ్రి శ్రీ పొలేటి నాగేశ్వరరావు. గుంటూరు జిల్లా, సబ్ రిజిస్ట్రార్, తెనాలి వద్ద నమోదు చేయబడింది. ఎస్ఆర్ఓ, తెనాలి వద్ద నమోదై ఉండి తెనాలి మున్సిపాలిటీ, తెనాలి, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.లోని 8వ బ్లాక్, 12వ వార్డు, ఐతానగర్, ... గల డి.నం. 4-30-40 (4-3-37 సమీపాన) కలిగిన ఆర్.సి.సి. రూఫ్ బిల్డింగ్‌తోపాటు (ఐటం-1) టి.ఎస్. నం. 495లో ఎ. 2.71 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో 144.95 చ.గ.ల విస్తీర్ణం, (ఐటం-2) టి.ఎస్. నం. 495లో ఎ. 2.71 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో 293.33 చ.గ.ల విస్తీర్ణం గల భూమి, (ఐటం-3) టి.ఎస్. నం. 495లో ఎ. 2.71 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో 271.74 చ.గ.ల విస్తీర్ణం గల భూమి కలిగి ఉండి 710 చ.గ.ల విస్తీర్ణం గల నివాస ఇంటి స్థలం యావత్తు మరియు సరిహద్దులు: 144.95 చ.గ.లు, గిఫ్ట్ డీడ్ 6855/2006, తేది: 01.12.2006కు సరిహద్దులు (ఐటం-1): తూర్పు: శ్రీ పి. కృష్ణమూర్తి చౌదరి యొక్క స్థలం (ఐటం-2) (48'.4"), పశ్చిమం: 12 అడుగుల వెడల్పు గల జాయింట్ బజార్ పాసేజ్ (54'.0"), ఉత్తరం: మున్సిపల్ బజార్ (26'.9"), దక్షిణం: శ్రీమతి ... వెంకాయమ్మ, శ్రీమతి ... సీతారావమ్మ యొక్క స్థలం (24'.3"). 293.33 చ.గ.లు, గిఫ్ట్ డీడ్ 6855/2006, తేది: 01.12.2006కు సరిహద్దులు (ఐటం-2): తూర్పు: శ్రీ వేమూరి ... మరియు ఇతరుల స్థలం (39'.6"), పశ్చిమం: శ్రీ పి. కృష్ణమూర్తి చౌదరి యొక్క స్థలం (ఐటం-1) (48'.4"), ఉత్తరం: మున్సిపల్ బజార్ (60'.0"), దక్షిణం: ... యొక్క స్థలం (60'.0"). 271.74 చ.గ.లు, గిఫ్ట్ డీడ్ 6855/2006, తేది: 01.12.2006కు సరిహద్దులు (ఐటం-3): తూర్పు: శ్రీ వేమూరి సత్యనారాయణ మరియు ఇతరుల స్థలం (40'.6"), పశ్చిమం: ... రామయ్య యొక్క స్థలం (41'.6"), ఉత్తరం: ... మరియు ఇతరుల స్థలం (59'.2"), దక్షిణం: మున్సిపల్ బజార్ (60'.2").

రిజర్వు ధర: రూ. 92,00,000/-, బయానా: రూ. 9,20,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్: రూ. 50,000/-

ఆస్తి నం. 5: "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని: శ్రీ పొలేటి నాగేశ్వరరావు తండ్రి శ్రీ పొలేటి కృష్ణమూర్తి, డాక్యుమెంట్ నం. 6856/2006 తేది: 01.12.2006 మరియు రిజిస్టర్డ్ విల్ 146/1980 తేది: 03.07.1980 ప్రకారం గుంటూరు జిల్లా, తెనాలి సబ్ రిజిస్ట్రార్ వద్ద నమోదు చేయబడింది. ... డి.నం. 4-30-40 (4-3-37 సమీపాన) కలిగిన ఆర్.సి.సి. రూఫ్ బిల్డింగ్‌తో పాటు (ఐటం-1) టి.ఎస్. నం. 495లో ఎ. 2.71 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో 62.33 చ.గ.ల విస్తీర్ణం, (ఐటం-2) టి.ఎస్. నం. 495లో ఎ. 2.71 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో 221.17 చ.గ.ల విస్తీర్ణం గల భూమి కలిగి ఉండి 283.50 చ.గ.ల విస్తీర్ణం గల నివాస ఇంటి స్థలం యావత్తు మరియు సరిహద్దులు: 62.33 చ.గ.లు, గిఫ్ట్ డీడ్ 6856/2006, తేది: 01.12.2006కు సరిహద్దులు (ఐటం-1): తూర్పు: జాయింట్ బజార్ ఏరియా (23'.3"), పశ్చిమం: ... (23'.3"), ఉత్తరం: మున్సిపల్ బజార్ (25'.3"), దక్షిణం: ... (23'.0"). 221.17 చ.గ.లు, రిజిస్టర్డ్ విల్ 146/1980, తేది: 03.07.1980కు సరిహద్దులు (ఐటం-2): తూర్పు: ... (27.03"), పశ్చిమం: ... (27.03"), ఉత్తరం: మున్సిపల్ బజార్ (94'.9"), దక్షిణం: ... (94'.9").

రిజర్వు ధర: రూ. 45,00,000/-, బయానా: రూ. 4,50,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్: రూ. 50,000/-

బయానా చెల్లింపు మరియు బిడ్ దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది: కాబోయే బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) వద్ద తమంతట తాము నమోదు కావలెను. ... కాబోయే బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.
తనిఖీ మరియు అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాబోయే బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ శ్రీ వి.ఎస్.వి. సత్యనారాయణ, మెసర్స్ రఘు అసోసియేట్స్, హైదరాబాద్, ఫోన్: 8885552284, మొబైల్: 9440836500 వారిని సంప్రదించవచ్చును మరియు అధీకృత అధికారి, శ్రీ సి. రవిశంకర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, SAMB, సికింద్రాబాద్, మొబైల్ నం. 8008222340 వారిని కూడా సంప్రదించవచ్చును.

గమనిక: అపరిష్కృతంగా ఉన్న కేసుల స్థితి:
- S.A. No. 179 of 2021, పి. నాగేశ్వరరావు వర్సెస్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిఆర్‌టి-2, హైదరాబాద్ వద్ద అపరిష్కృతంగా ఉంది.
- ఆస్తి నం. 3లో (ఆంజనేయ నగర్, గంగానమ్మపేట్, తెనాలి) ఎస్ఆర్‌ఐ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు SBI SAMB సికింద్రాబాద్ వారి మధ్య SA No 260/2021, DRT, విశాఖపట్నం వారు వేలం అమ్మకానికి అనుమతినిచ్చారు. భౌతిక స్వాధీనత లీజు కాల వ్యవధి పూర్తి అయిన తరువాత 11.10.2023 తేదీన ఇవ్వబడుతుంది. ...

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in, (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 09.01.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — రామిరెడ్డి బ్రాంచి, నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఎ.పి-522601.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము పూర్వము ఆంధ్రా బ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత-1:** శ్రీ దావులూరి సురేష్, తండ్రి: డి.అంజయ్య, 2-230, మెయిన్‌రోడ్డు, గోగులపాడు, గుంటూరు జిల్లా-522617, ఆంధ్రప్రదేశ్, ఇండియా. **ఋణగ్రహీత-2:** శ్రీ దావులూరి అంజయ్య (తండ్రి), తండ్రి: శ్రీ చిన వెంకయ్య, డి.నెం.2-230, మెయిన్‌రోడ్డు, గోగులపాడు, గుంటూరు జిల్లా-522617, ఆంధ్రప్రదేశ్, ఇండియా. **హామీదారు:** శ్రీమతి దావులూరి లక్ష్మి (తల్లి), భర్త: శ్రీ డి.అంజయ్య, డి.నెం.2-230, మెయిన్‌రోడ్డు, గోగులపాడు, గుంటూరు జిల్లా-522617, ఆంధ్రప్రదేశ్, ఇండియా. **సహ-హామీదారు:** శ్రీ వెలమ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, గోగులపాడు, రొంపిచర్ల మండలం, గుంటూరు జిల్లా-522617 వారు 01.08.2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.3,07,400/- (అక్షరాల మూడు లక్షల ఏడు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) + వడ్డీ + ఖర్చులు ... ఆస్తి స్వాధీనము చేసుకొన్నారు. ...

స్థిరాస్తుల వివరణ: ... రైల్వేస్టేషన్ దగ్గర, డి.నెం. 449/2, 387, 386/1 నందు దస్తావేజు ప్రకారము 588.69 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.27 & 29 నకు సంబంధించిన యావదాస్తి. ప్లాట్ నెం.27కు హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.18; పడమర: ప్లాట్ నెం.26, 25; ఉత్తరం: ప్లాట్ నెం.28. విస్తీర్ణము: 301.11 చ॥గ॥. ప్లాట్ నెం.29కు హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.28; పడమర: ఇతరులకు చెందిన ప్లాటు; ఉత్తరం: ఇరుకులపాటి రాధమ్మకు చెందిన ఆస్తి. విస్తీర్ణము: 287.58 చ॥గ॥.

తేది: 04-01-2023, ప్రదేశము: నరసరావుపేట — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా